# మౌలిక వసతులు

## (రహదారులు, మురుగునీటికాలువలు, స్మశానాలు)


జి. వేణుగోపాల్
ఎస్. పద్మరాణి
సి.హెచ్. బాల వసుధర్








- ముఖ్యమైన విధి
- సెక్షన్ 45 (1)

(i) గ్రామ పంచాయతీ కి చెందిన అన్ని భవనాలు, అన్ని పబ్లిక్ రోడ్లు, వాటికి చెందిన అన్ని వంతెనలు, కల్వర్టులు, డ్యాములు, కాజువేల నిర్మాణం, మరమ్మత్తు మరియు నిర్వహణ

(iii) మురుగునీటి కాలువుల (డ్రైన్ల) నిర్మాణం మరియు నిర్వహణ  వాటిలోని మురుగునీటి తొలగింపు

(vi) దహన, ఖనన వాటికల ఏర్పాటు, నిర్వహణ మరియు క్లెయిమ్ చేయని మానవ జంతు మృత కళేబరాల సంస్కారము

# రహదారులు

## ప్రధానంగామూడు రకాలు

1. వాటి నిర్మాణానికి ఉపయోగించిన మెటీరియల్ ఆధారంగా
2. అవి ఉన్న స్థలం ఆధారంగా
3. వాటి యాజమాన్యం ఆధారంగా

## 1. నిర్మాణ సామాగ్రి (Material) ఆధారంగా:

i. మట్టి రోడ్లు (Earthen Roads)

ii. గ్రావెల్ రోడ్లు (Gravel Roads)

iii. మెటల్ రోడ్లు (Metal Roads or WBM - Water Bound Macadam Roads )

iv. బి.టి. (బిటుమినస్)రోడ్లు (BT Roads)

v. సిమెంట్ కాంక్రీటు (సిసి) రోడ్లు (CC Roads)







## 2. అవి ఉన్న స్థలం (Location)ఆధారంగా

1. ప్రధాన రహదారులు (Main Roads)
2. అంతర్గత రహదారులు (Internal Roads)
3. అప్రోచ్ రహదారులు (Approach Roads)
4. లింకు రహదారులు (Link Roads)
5. పొలాలకు వెళ్ళే రహదారులు (Field Roads)
6. అడవికి వెళ్ళే రహదారులు (Forest Roads)
7. స్మశానానికి వెళ్ళే రహదారులు (Roads to Burial & Burning grounds)
8. ప్రభుత్వ సంస్థలకు వెళ్ళే రహదారులు (Roads to Public Institutions)

# <u>3. వాటి యాజమాన్యం (Ownership) ఆధారంగా</u>

**సెక్షన్ 114 - గ్రామపంచాయతీ పరిధిలోని రోడ్ల వర్గీకరణ**

1. జాతీయ రహదారులు
2. ఆర్&బి మరియు రాష్ట్ర రహదారులు
3. జిల్లా పరిషత్ రహదారులు
4. మండల పరిషత్ రహదారులు
5. గ్రామపంచాయతీ రహదారులు

**సెక్షన్  53 – పైన పేర్కొన్న 1,2,3,4 మినహాయించగా మిగిలినవి గ్రామపంచాయతీ రహదారులు**

# గ్రామపంచాయితీ రహదారులు

# మూడు ముఖ్యమైన అంశాలు

1.రహదారుల నిర్మాణం

2.రహదారుల నిర్వహణ

3.రహదారుల సంరక్షణ

# 1. రహదారుల నిర్మాణం - నిధులు:

i. 15 వ ఆర్థిక సంఘం నిధులు
ii. ఉపాధి హామీ పథకం నిధులు (మెటీరియల్ కంపోనెంట్)
iii. ఎస్ సి, ఎస్ టి సబ్ ప్లాన్ నిధులు (ఆయా వర్గాలకు మాత్రమే వినియోగించాలి)
iv. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన నిధులు (ప్రధాన లింకు రోడ్లకు మాత్రమే)
v. నాబార్డ్ నిధులు
vi. శాసన సభ్యుల, పార్లమెంటు సభ్యుల నిధులు
vii. ప్రోత్సాహక నిధులు
viii. ప్రత్యేక నిధులు
ix. రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు
x. వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఎఎంసి) నిధులు
xi. 10 % గ్రామపంచాయితీ నిధులు (ప్రస్తుతం ఉన్న రోడ్ల నిర్వహణ అనంతరం మిగిలినట్టయితే)

## ➢ ఉపాధి హామీ పథకం నిధులు(మెటీరియల్ కంపోనంట్)- సిసి రోడ్ల నిర్మాణం

- జి ఒ ఎంఎస్ నెంబర్. 171 పిఆర్ & ఆర్డి తేది 27.11.2019
- గ్రామపంచాయతీ జనాభాతో సంబంధం లేకుండా 90:10 నిష్పత్తిలో నిధుల అందుబాటు
- (90% - ఉపాధి హామీ పథకం నిధులు(మెటీరియల్ కంపోనెంట్), 10% - కన్వర్జెన్స్ నిధులు

## 2. రహదారుల నిర్వహణ - నిధులు:

1. గ్రామపంచాయతి నిధులు (10 శాతం)
2. మండల పరిషత్ నిధులు
3. విపత్తు సహాయక నిధులు (Disaster Relief  Funds)

# 3. రహదారుల సంరక్షణ-పంచాయతీ రాజ్ చట్ట నిబంధనలు

1. **సెక్షన్ 53 (1)** - గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న రోడ్లలో మండల పరిషత్, జిల్లా పరిషత్, రాష్ట్ర మరియు ఆర్ & బి రోడ్లు, జాతీయ హైవేలు కాక మిగిలిన రోడ్లన్నీ గ్రామపంచాయతీకి చెందుతాయి

- జాతీయ రహదారులు మినహాయించి మిగిలిన రోడ్ల మీద ఆక్రమణలను తొలగించే అధికారం **గ్రామపంచాయతీకి** కల్పించబడింది

2. **సెక్షన్ 93** – రోడ్ల మీద చెత్త వేయడం మరియు మురికి నీరు వదలడం నిషేధం

- జిఒఎంఎస్ నెంబర్ 68, పిఆర్&ఆర్డి 29.2.2000
- మురుగునీటిని వదులుటను 24 గంటల్లో ఆపుచేయమని కోరుతూ **కార్యనిర్వహణ ప్రాధికారి** నోటీసు జారీ, అరికట్టుటకు చర్యలు తీసుకొనుట
- మళ్ళీ అలాగేచేస్తే కార్యనిర్వహణ ప్రాధికారి తనిఖీ చేసి తగు చర్య తీసుకోవడంతో పాటు అభియోగములను దాఖలు చేయుట (ప్రాసిక్యూట్ చేయడం)

3. **సెక్షన్ 95** – పబ్లిక్ రోడ్లకుకానీ, గ్రామపంచాయితీ స్థిరాస్థికి కానీ గ్రామపంచాయతీ లైసెన్స్ లేనట్టయితే 20 మీటర్ల లోపు క్వారీలు తవ్వడం నిషేధం

1) **గ్రామపంచాయతీ** లైసెన్స్ మంజూరు చేయవచ్చు లేదా నిరాకరించవచ్చు
2) పరిసరములలోనివసిస్తున్న లేదాదాని పరిసరములల్లోకి వెళ్ళుటకు శాసనబద్ధ హక్కు కలిగిన వ్యక్తికి అపాయం లేదా న్యుసేన్స్ కలుగునని గ్రామపంచాయతీ భావిస్తే తవ్వకం ఆపమని, ఆవిధంగా అవ్వకుండా చర్యతీసుకోమని కోరవచ్చు

**3. సెక్షన్ 96 –** రోడ్ల మీద గోడ గాని, కంచె గాని, అడ్డు కలిగించే నిర్మాణాలు చేసి ఆటంకములు కల్పించుట నిషేధం

- జిఓఎంఎస్ నెంబర్ 68, పిఆర్&ఆర్డి 29.2.2000
- రోడ్డును సర్వే చేయించి సరిహద్దులు నిర్ణయించిన తర్వాత తొలగించుటకు నోటీసు ఇచ్చుట
- నిర్మించిన వ్యక్తి అడ్డంకిని తొలగించకపోతే **కార్యనిర్వహణ ప్రాధికారి** దానిని తొలగింపు చేయుట, దానికైన ఖర్చును వసూలు చేయుట
- ఏపేని కార్యక్రమాల కొరకు తాత్కాలికంగా షామియానాలను, పందిళ్ళు వేయుట నిషేధం
- పెళ్లి, అశుభ కార్యక్రమాలకు, మతపరమైన కార్యక్రమాలకు సబబు అనిపిస్తే సెక్రటరీ ఆమోదం, కొంతభాగం, కొన్ని గంటలు మాత్రమే.

**4. సెక్షన్ 97** - తలుపు, గేటు, కడ్డీ లేక నెల అంతస్తు యొక్క కిటికీ బయటకు తెరచుకునుటను నిషేధించుట, క్రమబద్ధీకరించుట

1) **కార్యనిర్వహణ ప్రాధికారి** నుంచి లైసెన్స్ పొందకుండా తలుపుగానీ, కిటికీగానీ, గేట్ గానీ రోడ్డు మీదకు తెరుచుకోనేలా నిర్మించరాదు
2) నోటీసు ద్వారా తొలగించమని ప్రాధికార అధికారి కోరవచ్చు

**5. సెక్షన్ 98 & 53 (1)** – అతిక్రమణల (encroachments) తొలగింపు

1) తలుపు, గేటు, కడ్డీ లేక నేల అంతస్తు కాకుండా మరేదైనా రోడ్డుమీదకు ముందుకు పొడుచుకువచ్చిన వస్తువును, అతిక్రమణను లేక ఆటంకమును తొలగించవలసిందిగాను లేదా మార్పు చేయవలసిందిగాను **కార్యనిర్వహణ ప్రాధికారి** నోటీసు ద్వారా కోరవచ్చును
2) కాలపరిమితి చట్టము (Law of Limitation) లేదా లైసెన్సు లేదా అనుమతి ప్రకారం కాలావధి ఉన్నట్టయితే గ్రామపంచాయతీ నష్ట పరిహారం చెల్లించాలి

**6. సెక్షన్ 101** – పబ్లిక్ రోడ్లలో గోతులు తవ్వుట, ఆటంకము కల్పించుటపై నిషేధం

1) పబ్లిక్ రోడ్లలో **కార్యనిర్వహణ ప్రాధికారి పూర్వానుమతితోను**, విధించిన షరతులకులోబడితప్ప
2) అనుమతి మంజూరైన మీదట చాలినంత కంచె వేయుట, రాత్రిపూట దీపములు పెట్టుట
3) విరుద్ధముగా ప్రవర్తిస్తే కార్యనిర్వహణ ప్రాధికారి తగు చర్యతీసుకుని ఆ ఖర్చును వసూలు చేయుట

**7. సెక్షన్ 102** – అనుమతిలేకుండా పబ్లిక్కు రోడ్డుమొదలైన వాటిపై చెట్లను నాటుట లేక కొట్టివేయుట నిషేధము

1) **కార్యనిర్వహణ ప్రాధికారి పూర్వానుమతితోను**, విధించిన షరతులకులోబడితప్ప చెట్టును నాటరాదు
2) కార్యనిర్వహణ ప్రాధికారి పూర్వానుమతితోను, విధించిన షరతులకులోబడితప్పఏచెట్టునుగానీ కొట్టివేయరాదు, తొలగించరాదు, నాశనం చేయరాదు, దానికొమ్మలు నరకరాదు లేక దాని బెరడు తియ్యరాదు ఆకులు లేక పండ్లు కోయరాదు

**8. సెక్షన్ 111** – పబ్లిక్ రోడ్ల లేకస్థలములేక అందలి భాగములో లేదా దానిపై **గ్రామపంచాయతీ అనుమతితో** పబ్లిక్ నోటీసు ద్వారా ఏ జంతువులనైను లేక వసువులనైనాను అమ్ముటకు, అమ్మటానికి ప్రదర్శించటాన్ని నిషేధించవచ్చును, లైసెన్స్ ఇవ్వవచ్చును, లేక క్రమపరచవచ్చును

**9. సెక్షన్ 144** - కుల మతాలకు అతీతంగా గ్రామపంచాయతీ రోడ్లు, మార్కెట్లు, బావులు, చెరువులు ఉపయోగించుటకుఅందరికి హక్కు కలిగిఉండుట

# మురుగునీటి కాలువలు (Drains)

➤ ఒక వీధిలో డ్రైను నిర్మించాలంటే జియో ఫిజికల్ సర్వే లేదా టోటల్ స్టేషన్స్ సర్వే లేదా జిడిబీస్ సర్వే నిర్వహించాలి. తర్వాత డ్రైను పొడవు, డ్రెయిన్ వెళ్ళే ప్రదేశంలో ఉన్న ఇళ్ళ సంఖ్య, జనాభా ఆధారంగా డ్రైను నిర్మిస్తారు. వీటిని ముఖ్యంగా రెండు రకాలుగా వర్గీకరించవచ్చు. అవి

**1. బహిరంగ మురుగునీటి కాలువలు (Open drains)**

**2. భూగర్భ మురుగు నీటి కాలువలు (Under ground drains)**

## 1. బహిరంగ మురుగునీటి కాలువలు (Open Drains):

ఒకవేళ వీటిపైన మూతలు వేసినట్టయితే వాటిని Open Drain with cover Slabs అంటారు. ఈవిధంగా మూతలు వేసినవాటినే క్లోజ్డ్ డ్రైన్లు అంటారు.

**i. కచ్చా మురుగునీటి కాలువలు (Kachcha Drains)**

**ii. ఇటుక కట్టడపు మురుగునీటి కాలువలు (Brick Masonry Drains)**

**iii. రాతి కట్టడపు మురుగునీటి కాలువలు (Random Rubble Stone Drains)**

**iv. రీఇన్ఫోర్స్డ్ సిమెంట్ కాంక్రీట్ మురుగునీటి కాలువలు (Reinforced Cement Concrete Drains)**

**v. సిమెంట్ కాంక్రీట్ మురుగునీటి కాలువలు (Cement Concrete Drains)**



Open drain under construction



Open drain



Open drain covered with slabs

## 2. భూగర్భ మురుగు నీటి కాలువలు (Under Ground Drains):

వీటిని భూమిలో వేస్తారు. అక్కడున్న పరిస్థితులను బట్టి రోడ్డు మధ్యలోకాని రోడ్డు పక్కన కాని నిర్మిస్తారు. ఆర్ సి సి లేదా ప్లాస్టిక్ పైపులను కానీ వాడతారు.









**Under ground drain (UGD) under construction and UGD after completion**

# మురుగునీటి కాలువలు – మూడు ముఖ్యమైన అంశాలు

1. నిర్మాణం
2. నిర్వహణ
3. సంరక్షణ

## 1. మురుగు కాలువ నిర్మాణం - నిధులు:

I. 15 వ ఆర్థిక సంఘం నిధులు, రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు
II. ఉపాధి హామీ పథకం నిధులు (మెటీరియల్ కంపోనెంట్)
III. ఎస్ సి, ఎస్ టి సబ్ ప్లాన్ నిధులు (ఆయా వర్గాలకు మాత్రమే వినియోగించాలి
IV. శాసన సభ్యుల నిధులు, పార్లమెంటు సభ్యుల నిధులు
V. ప్రోత్సాహక నిధులు, ప్రత్యేక నిధులు
VI. 10% గ్రామపంచాయితీ నిధులు (ప్రస్తుతం ఉన్న రోడ్ల నిర్వహణ అనంతరం మిగిలినట్టయితే)
VII. స్వచ్ఛ భారత్ నిధులు

## 2. మురుగునీటి కాలువల నిర్వహణ - నిధులు:

1. గ్రామపంచాయతీ నిధులు
2. 15 వ ఆర్థిక సంఘం నిధులు, రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు
3. విపత్తు సహాయక నిధులు (Disaster Relief Funds)

## 3. మురుగునీటి కాలువల సరక్షణ:

**సెక్షన్ 100** – మురికి కాలువ, జలదారిపై అనుమతి లేకుండా భవనములు నిర్మించుట నిషేధము

(1) కార్యనిర్వహణ అధికారి లేదా అట్టి కార్యనిర్వహణ అధికారిచే అధీకృతుడైన వ్యక్తి లిఖిత పూర్వక అనుమతి లేకుండా నిర్మించుట నిషేధం

(2) సబ్ సెక్షన్ (1) కు విరుద్ధంగా నిర్మించినట్టయితే కూల్చివేతకు నోటీసు ద్వారా కోరుట

జి ఒ ఎంఎస్ నెంబర్ 250, పిఆర్ & ఆర్డి (నియమాలు) 1.7 2002

# స్మశానాలు (Burial & Burning Grounds)








గ్రామపంచాయతీలలో వివిధ కులాలకు, మతాలకు చెందిన వారికి ప్రత్యేకమైన ఖనన దహన వాటికలు ఉన్నప్పటికీ పంచాయతీ రాజ్ చట్టం 1994 ప్రకారం అవి మూడు రకాలు:

1. **పంచాయితీలో రిజిస్టరైనవి**
2. **పంచాయితీచే లైసెన్సు ఇవ్వబడినవి**
3. **పంచాయితీచే ఏర్పాటు చేయబడినవి**

# ఖనన, దహనవాటికలు
# పంచాయతీ రాజ్ చట్ట నిబంధనలు

**1. సెక్షన్ 85** – ఖనన దహన వాటికల **రిజిస్ట్రేషన్**

(1) రిజిస్టర్ చేయబడని స్థలముల రిజిస్టర్ చేయుట

(2) సొంతదారు లేనిచో గ్రామపంచాయతి రిజిస్టర్ చేయవలెను లేదా మూసివేయవచ్చును

**2. సెక్షన్ 86** – శవముల సంస్కారమున కొరకైన స్థలమునకు **లైసెన్స్** ఇచ్చుట

(1)లైసెన్సు పొందకుండా ప్రయివేటుదైనా పబ్లికు దైనను ప్రాంభించరాదు, ఏర్పాటు చేయరాదు, నిర్మించరాదు లేక ఉపయోగించరాదు

(2)దరఖాస్తుతో పాటు స్థలము ప్లాను, ప్రదేశం,సరిహద్దులు, విస్తీర్ణం, సొంతదారు, సమాజం, నిర్వహణ పద్ధతి వివరాలు

(3)**జిల్లా ఆరోగ్య అధికారితో** పంచాయతీ సంప్రదింపులు

(a)లైసెన్స్ మంజూరు చేయవచ్చు, లేదా తిరస్కరించవచ్చు

(b)స్థలం విషయంలో తగిన ఆక్షేపణలు/అభ్యంతరాలు ఉన్నాయని గ్రామపంచాయతీ భావించినట్టయితే అవి తొలగించే వరకు వాయిదా

(4) సబ్ సెక్షన్ (3) ప్రకారం గ్రామపంచాయతీ నిర్ణయంపై **కలెక్టర్** కు అధికారం

**3. సెక్షన్ 87** – గ్రామపంచాయతీచే **తన నిధి ఖర్చుతో** దహన ఖనన వాటికల ఏర్పాటు, అద్దె, ఫీజు వసూలు

**4. సెక్షన్ 88** – సెక్షన్లు 85, 86, 87 ప్రకారం మరియు ఈచట్టం రాకపూర్వం రిజిస్టరైన, లైసెన్సు ఇవ్వబడిన లేక ఏర్పాటు చేయబడిన స్థలముల వివరాలతో **ఒక పుస్తకాన్ని** నిర్వహించుట

**5. సెక్షన్ 89** – రిజిస్టర్ చేయని, లైసెన్స్ ఇవ్వబడని లేదా ఏర్పాటు చేయబడని స్థలములలో నివాస స్థలమునకు లేక మంచినీటి సరఫరా వనరునకు **200 మీటర్ల** లోపల ఖననము, దహనము చేయుటపై నిషేధం

**6. సెక్షన్ 90** – శవ సంస్కారం గుర్చిన సమాచారాన్ని గ్రామపంచాయతీ నియమించిన వ్యక్తికి అందజేయుట

**7. సెక్షన్ 91** – ఆరోగ్యమునకు ప్రమాదకరమైన లేదా సమాధులచే నిండిపోయిన ఖనన, దహన వాటికలను ఉపయోగించుటపై నిషేధము

(1) గ్రామపంచాయతీ **రూఢీగా అభిప్రాయపడినచో (If satisfied)**

(ఎ) ఖనన దహనవాటిక సమీపంలోనివసించు వ్యక్తుల ఆరోగ్యానికి అపాయకరమైనట్టి లేక అపాయకరముకాగలస్థితిలోలేక పరిస్థితిలో ఉన్నదని

లేదా

(బి) ఖనన వాటిక సమాధులతో నిండిపోయిందని, శవ సంస్కారమునకు తగు విధముగా ప్రాదికారమీయబడిన **అనువైన స్థలము** ఉందని లేక ఏర్పాటు చేయబడినదని

**కమిషనర్ ఆమోదంతో** నోటీసును ఇవ్వవచ్చును

ఆ నోటీసులో **రెండు నెలలు తక్కువ కాకుండా సమయమిచ్చుట**, ఆ కాలావధి గడిచిన పిమ్మట ఖనన, దహన లేదా ఏ సంస్కారము చేయుట నిషేధమని నోటీసులో స్పష్టంచేయుట

(2) నోటీసు కార్యాలయ బోర్డులో అతికించుట, దండోరా వేయుట

(3) ఆకాలావధి ముగిసిన పిమ్మట నోటీసును ఉల్లంఘిస్తూ శవ సంస్కారం చేయరాదు, చేయించరాదు, అందుకు అనుమతించరాదు

# స్మశానాలు ఏర్పాటు, నిర్వహణ, అభివృద్ధి- నిధులు

1. గ్రామపంచాయతీ నిధులు
2. మండల పరిషత్ నిధులు
3. జిల్లా పరిషత్ నిధులు
4. పార్లమెంటు సభ్యుని నిధులు
5. శాసన సభ్యుని నిధులు
6. ఎంజిఎస్ఆర్జిఎస్ నిధులు
7. 15వ ఆర్థిక సంఘం నిధులు

# ఇంజనీరింగ్ అసిస్టెంట్ విధులు

1. గ్రామ సచివాలయ పరిధిలోని పిఆర్, ఆర్ డబ్ల్యు ఎస్, ఎన్ఆర్ఇజిఎస్ అన్ని రకాల పనులే కాక ఇతర శాఖలకు చెందిన ఇంజినీరింగ్ పనులు చేయుట
2. గ్రామ సచివాలయం పరిధిలో గుర్తించిన పైన పేర్కొన్న పనులను గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికలో ఉండేటట్టుగా చూడటం
3. గ్రామసభచే అమోదించబడి గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికలో చేర్చబడిన పనులకు అంచనాలు తయారుచేయడం ముఖ్యమైన విధి
4. గ్రామపంచాయతీకి చెందిన ప్రజా పనులకు సంబంధించిన అన్ని విధులు నిర్వర్తించుట
5. సచివాలయ పరిధిలోని అన్ని ప్రభుత్వ ఆస్తులకు సంరక్షనాధికారి పాత్ర నిర్వహించాలి. సచివాలయ పరిధిలోని గ్రామపంచాయతీల ఆస్తుల రిజిస్టర్లను తయారు చేయుట, సదరు ఆస్తులను డిజిటల్ అసిస్టెంట్ సహాయంతో జియో టాగింగ్ చేయించి నేషనల్ అసెట్ డైరెక్టర్ సాఫ్ట్ వేర్ నందు అప్లోడ్ చేసి ఎప్పటికప్పుడు నవీకరణ చేయాలి
6. ఇంజనీరింగ్ పనులకు సంబంధించిన అంచనాలను తయారు చేయటం, అవసరమైన పరిపాలన సాంకేతికపరమైన మంజూరు ఉత్తర్వులు సంబంధిత అధికారుల నుంచి వచునట్లుగా చూడటం

## ఈ అంశం విషయమై సందేహాల నివృత్తి కోసం దిగువ తెల్పిన ఫాకల్టీని సంప్రదించగలరు:

జె. వేణుగోపాల్ – 8639469225 (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం, తూర్పు మరియు పశ్చిమ గోదావరి)

ఎస్. పద్మరాణి - 789362905) (కర్నూలు, చిత్తూరు, అనంతపురం, కడప)

సి.హెచ్. బాల వసుధర్ – 7780396421 (కృష్ణ, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు)

# Thank You